క్లుప్తంగా

దత్తాత్రేయుడికి పంచామృతాభిషేకం



పంచామృతాభిషేకం చేస్తున్న పూజారి

హుజూర్‌నగర్ : పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరంలో మంగళవారం దత్తాత్రేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ సాయిబాబా, విఘ్నేశ్వర మూలవిరాట్లకు పంచామృతాలతో అభిషేకం, వివిధ పుష్పాలతో అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ అన్నమయ్య భజన బృందం వారిచే భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చర్చికి వాయిద్య పరికరాలు బహూకరణ



పాస్టర్ ప్రభుదాస్‌కు వాయిద్య పరికరాలు అందజేస్తున్న కోటేష్‌నాయక్ దంపతులు

మఠంపల్లి : మండలంలోని పాతదొనబండతండాలో గల చర్చికి స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకుడు భూక్యా కోటేష్‌నాయక్– రేణుక దంపతులు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మంగళవారం రూ.లక్షా 10 వేల విలువ గల వాయిద్య పరికరాలను బహూకరించారు. ఈ సందర్భంగా కోటేష్‌నాయక్ దంపతులను చర్చి పాస్టర్ ప్రభుదాసు, గ్రామస్తులు, క్రైస్తవులు అభినందించారు. బాబునాయక్, మోహన్ నాయక్, దూబ్లానాయక్, హనుమానాయక్, జగన్నాథ్, నరేష్‌నాయక్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నడిగూడెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.డి. ఇమామ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే నలమాద పద్మావతి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. మండలానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు.

పేదలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం



రాంపురంలో పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రాంపురంలో నిరుపేదలకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు సేవ చేయమే లయన్స్‌క్లబ్ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, సభ్యులు దశరథ, కొణతం సీతారాంరెడ్డి, జిలకర రామస్వామి, గుండా సత్యనారాయణ, సూర్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, సైదులు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు అందజేత



పుస్తకాలు అందజేస్తున్న కాశీయాదవ్

పాలకవీడు : మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన యరగొర్ల సైదులుయాదవ్ తాను గతంలో చదువుకున్న నేరేడుచర్ల మండల కేంద్రంలోని గ్రంథాలయానికి రూ. 30,000ల విలువ గల వంద గ్రూప్ –1, 2 పోటీ పరీక్షల పుస్తకాలను మన ఊరు– మన సేవా సంస్థ ఆధ్వర్యంలో బహూకరించారు. మన ఊరు– మన సేవా సంస్థ కోఆర్డినేటర్ యరగొర్ల కాశీయాదవ్ పుస్తకాలను మంగళవారం గ్రంథాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మన ఊరు – మన సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

గరిడేపల్లి : ప్రజాస్వామ్యాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందని సీపీఎం నాయకుడు ఎస్‌కె యాకూబ్ అన్నారు. మంగళవారం మండలంలోని కీతవారిగూడెంలో యానాల సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదులు, దోసపాటి భిక్షం, మాజీ ఎంపీటీసీ జుట్టుకొండ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి శ్రీనివాస్, పఠాన్ మహబూబ్ అలీ, భిక్షం, మట్టయ్య, సుధాకర్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డుగా మారేదెప్పుడో..!

- మొద్దులచెరువు– మోతె రోడ్డు మూలమలుపుల్లో నిత్యం ప్రమాదాలు
- పలుచోట్ల ఆక్రమణ, గుంతలమయం
- నేషనల్ హైవేలకు అనుసంధానంగా ఉండటంతో పెరిగిన రాకపోకలు
- రహదారిని విస్తరించాలని కోరుతున్న ప్రజలు



మొద్దులచెరువు నుంచి మోతె రోడ్డు

మునగాల : మండలంలోని మొద్దులచెరువు నుంచి మోతె మండల కేంద్రం వరకు 13 కి.మీ మేర గల ఆర్‌అండ్‌బీ రహదారి దయనీయంగా మారింది. హైదరాబాద్– విజయవాడలను కలిపే ఎన్‌హెచ్–65, సూర్యాపేట– ఖమ్మంల మధ్య నూతనంగా నిర్మించే ఎన్‌హెచ్– 365 రహదారులను కలిపే ఈ రోడ్డు ఇరుపక్కల ఆక్రమణకు గురైంది. కొన్నేళ్లుగా ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో గుంతలమయంగా మారి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రహదారిని డబుల్‌రోడ్డుగా మార్చాలని రెండు మండలాల ప్రజలు పలుమార్లు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం కన్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు అనేక మూలమలుపులతో ఉండడంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. డబుల్‌రోడ్డుగా మార్చితే రెండు మండలాలకు చెందిన సుమారు పది గ్రామాల ప్రజలు హైదరాబాద్, విజయవాడ, ఖమ్మం పట్టణాలకు వెళ్లేందుకు వీలుగా ఉంటుంది. ప్రస్తుతం రెండు మండలాలు కోదాడ నియోజకవర్గ పరిధిలో ఉండడం, కోదాడ ఎమ్మెల్యే అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో డబుల్ రోడ్డుగా మార్చేందుకు అధికారులతో ప్రతిపాదనలు తయారు చేయించి నిధులు మంజూరు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి



మొద్దులచెరువు– మోతె మధ్య గల రోడ్డుపై నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ రహదారి మూలమలుపులతో ఉండడం మూలంగా ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. డబుల్‌రోడ్డుగా మార్చాలని కోదాడ ఎమ్మెల్యేను గతంలో లిఖితపూర్వకంగా కోరాం.

– సొంపంగు జానయ్య, రేపాల

ఆక్రమణకు గురైంది



రోడ్డు ఇరుపక్కలా ఆక్రమణకు గురవుతోంది. గుంతలమయంగా మారి కనీసం ద్విచక్ర వాహనాలు కూడా ప్రయాణించే వీలు లేదు. రోడ్డులో మూలమలుపులు ఉండడంతో తరచూ ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడుతున్నారు. తక్షణమే డబుల్‌రోడ్డుగా మార్చాలి.

– పాలపాటి ప్రవీణ్, విజయరాఘవపురం

ప్రతిపాదనలు పంపాం



మొద్దులచెరువు నుంచి మోతె మండల కేంద్రం వరకు గల 12.8కి.మీ ఆర్‌అండ్‌బీ రహదారిని డబుల్ రోడ్డుగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేశాం. ప్రస్తుతం నిధుల కొరతతో కనీసం రోడ్డుపై గుంతలను పూడ్చలేకపోతున్నా

– బి.సత్యనారాయణ, ఆర్‌అండ్‌బీ ఏఈ, మునగాల

శ్రీరాముడి ఆలయ నిర్మాణంతో కల నెరవేరింది



నేరేడుచర్లలో అయోధ్య రామమందిర అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న భక్తులు

- అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా నర్సింగ్‌రావు



అభయాంజనేయస్వామి ఆలయం నుంచి అక్షింతల కలశాలను తీసుకొస్తున్న అర్చకులు

నేరేడుచర్ల : అయోధ్యలోని శ్రీరామ జన్మభూమిలో రాములవారి భవ్య మందిరం నిర్మించాలనే కోట్లాది భారతీయ ప్రజల కల నెరవేరిందని అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా నర్సింగ్‌రావు అన్నారు. అయోధ్యలో జనవరి 22న సుందర రామ మందిరం ప్రారంభం, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అక్కడ వేద పండితులచే పూజలు నిర్వహించబడి నేరేడుచర్లకు చేరుకున్న అక్షింతల కలశాలకు పట్టణంలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయం ప్రాంగణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు వేద మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతల కలశాలను రథంపై ఉంచి పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ అయోధ్య అక్షింతలను జనవరి 1వ తేదీ నుంచి 15 వరకు ఇంటింటికీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాచకొండ శేఖర్, వేణుగోపాల్‌రెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి, నాగండ్ల శ్రీధర్, రాచకొండ రామన్న, చల్లా శ్రీలతారెడ్డి, కోణతం సీతారాంరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, ధనుంజయ నాయుడు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, మచ్చ శ్రీను, నాగిరెడ్డి, రాములు, అయ్యప్ప, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యేనా..?

నడిగూడెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి తొలిసారిగా హాజరుకానున్నారు. మండలంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించనున్నారు. గతంలో సర్వసభ్య సమావేశాలు మొక్కుబడిగానే నిర్వహించేవారు. అధికారులు కూడా మొక్కుబడిగానే నివేదికలు సమర్పించేవారు. అయితే మండలంలో పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయి. పలు గ్రామాలలో డ్రెయినేజీలు లేక వీధుల్లోనే మురుగు నీరు నిల్వ ఉంటున్నది. అలాగే సాగర్ కాల్వకు అనుసంధానంగా ఉన్న ఎత్తిపోతల పథకాలు మూతపడే దశకు చేరాయి. ఎస్సారెస్పీ కాల్వలకైతే నేటికీ చుక్క నీరు రాలేదు. పలు గ్రామాలలో ప్రజలు తాగు నీటికోసం ఇబ్బందులు పడుతున్నారు. సిరిపురం, కరివిరాల, కాగితరామచంద్రాపురం గ్రామాలలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలపై చర్చించి, పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై విద్యుత్ స్తంభాలను తొలగించాలి



రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : మండల కేంద్రం నుంచి గరిడేపల్లి మండలం కీతవారిగూడెం వరకు రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా బీటీ రోడ్డు నిర్మించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్తంభాలను తొలగించాలని కొక్కిరేణి, గణపవరం గ్రామాల సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను వారు పరిశీలించి మాట్లాడారు. స్తంభాల విషయమై పలుమార్లు ఆర్‌అండ్‌బీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినా వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు మిట్టగణుపుల ముత్యాలు, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, గల్లా సుధాకర్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

కోదాడరూరల్ : రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని, లేకుంటే బీజేపీని చిత్తుగా ఓడిస్తామని టీఎస్ ఎమ్మార్పీస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, కోదాడ ఇన్‌చార్జ్ చింత బాబుమాదిగ అన్నారు. మంగళవారం కోదాడ మండలంలోని దోరకుంటలో సంఘ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లెపోగు స్వామి మాదిగ, మొలుగురి ఏసోబ్, మహేష్, గోపి, దాసు, శోభన్‌బాబు, భూపతి, చరణ్, బ్రహ్మం, క్రాంతి తదితరులున్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



పడిపూజలో పాల్గొన్న భక్తులు

కోదాడ అర్బన్ : కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న అయ్యప్ప దేవాలయంలో మంగళవారం అయ్యప్ప పడి పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. తదనంతరం అన్నదాన దాత దంతాల నాగయ్య, దమయంతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్లూరి పద్మజ, దంతాల శ్రీను దంపతులు, మాలధారులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కోదాడ అర్బన్ : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదానం దాతలు చిలక లక్ష్మీనారాయణ, లక్ష్మీకిరణ్ కుమార్, విశ్వ సౌజన్య, పోటు ముత్తు, విద్యాసాగర్, భారతి, ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరపయ్య, అన్నదానం నిర్వాహకులు హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

మఠంపల్లి : మండలంలోని కొత్తదొనబండతండాకు చెందిన నిరుపేద దివ్యాంగురాలికి స్థానికుడు, పులిచింతల ప్రాజెక్ట్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనునాయక్ రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను మంగళవారం గ్రామపెద్దలు, నాయకుల ద్వారా అందజేశారు. బాలు నాయక్, రామానాయక్, కీరునాయక్, దూద్యా, అనిల్, నవీన్, వంశీ, లచ్చీరాం, నరసింహా, చినభిక్షం, చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మోతె : మండల పరిధిలోని పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను నర్సింహాపురం బ్రిడ్జి వద్ద మంగళవారం పట్టుకున్నట్లు మోతె ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. పాలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పేదల అభ్యున్నతికి వెంకట్‌రెడ్డి కృషి



పశ్య వెంకట్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న పశ్య పద్మ, నాయకులు

హుజూర్‌నగర్ : నమ్ముకున్న ఎర్ర జెండా నీడన నిలిచి పేదల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు పశ్య వెంకట్‌రెడ్డి అని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. హుజూర్‌నగర్‌లో మంగళవారం మృతి చెందిన సీపీఐ నాయకుడు పశ్య వెంకట్‌రెడ్డి మృతదేహంపై వారు పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, అనంతు మల్లేశ్వరి, ఉస్తెల నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాస్, శ్రీనివాస్, సూర్యనారాయణ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కృష్ణ, వెంకన్న, సైదులు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్‌రావు, నాయకులు అంజిరెడ్డి, అజీజ్ పాషా, సీపీఎం నాయకులు పాండు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



కోదాడఅర్బన్ : సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో కేక్ కట్ చేస్తున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నారాయణరెడ్డి

కోదాడఅర్బన్ : దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణే ఎర్ర జెండా లక్ష్యమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న కాన్పూరులో ఆవిర్భవించిన సీపీఐ పురిటిలోనే ఎన్నో నిర్బంధాలు, నిషేధాలు, కుట్రలు, కేసులను ఎదుర్కొందన్నారు. అనంతరం ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి షేక్.లతీఫ్, నాయకులు ఉప్పుతల శ్రీనివాస్, షేక్.జానీ, రమేష్, నాగుల్‌మీరా, కొండలు, పాపా నాయక్, మీరా, రహిమాన్, అంజమ్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తెల నారాయణరెడ్డి సీపీఐ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ కార్యదర్శి దొంగలంక రాజు, నాయకులు చిత్తలూరి వీరబాబు, గోనె అంకయ్య, బాషా, జియాలుద్దీన్, తాళ్లూరి సత్యం, తోకల సైదులు, కొండ, మంగయ్య, కృష్ణ, లెనిన్, రామారావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, సీనియర్ నాయకుడు దాశరథి రామకృష్ణ ఎర్రజెండా ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సన్నెగండ్ల జాన్, కంటు మట్టయ్య, వల్లపుదాసు రామయ్య, చాంద్, కోటిరెడ్డి, ఆలీబాబా, బాల సైదా, నాగేశ్వరరావు, చిన్నజాన్, జలాలుద్దీన్, జాస్మిన్, ముత్తయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి : పేద ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో అరుణ పతాకాలు ఎగురవేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, అంబటి వెంకట్‌రెడ్డి, బెజ్జం రమేష్, వీరస్వామి, యేసుపాదం, చింతలచెర్వు పుల్లయ్య, పంగ గోవింద, ఈద సైదులు, వీరస్వామి, నాగయ్య, నబీసాహెబ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

హుజూర్‌నగర్‌రూరల్ : దేశ సమగ్రత, లౌకికవాద పరిరక్షణ కోసం హిందూ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని అమరవరంలో ఆ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు, పగిడిపాటి సైదిరెడ్డి, సైదులు, ఉపేంద్ర, కృష్ణయ్య, దుర్గారావు, వీరారెడ్డి, రాంరెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్, వెంకన్న భిక్షం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్

భవిష్యత్ కమ్యూనిజందే : గన్నా

నేరేడుచర్ల : భవిష్యత్ కమ్యూనిజందేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నేరేడుచర్లలో ఆయన పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. పేద ప్రజల సమస్యలు పరిష్కరించడానికి సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయనాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు, మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు అమరారపు పున్నయ్య, నాయకులు సత్యం, లక్ష్మి, శ్రీను, వెంకన్న, శ్రీనివాస్‌రావు, అంజయ్య, భిక్షం, గోపి, రాంబాబు తదితరులు ఉన్నారు.

సీపీఐని బలోపేతం చేద్దాం

కోదాడరూరల్ : భారత కమ్యూనిస్టు పార్టీని నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా బలోపేతం చేద్దామని ఆ పార్టీ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని తమ్మరలో భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాతంగి ప్రసాద్, గోసు నగేష్, పోతురాజు సత్యనారాయణ, బొల్లు ప్రసాద్, కోటినారాయణ, కొండా కోటేశ్వరరావు, రామకృష్ణ, గాంధీ తదితరులు ఉన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని సీపీఐ భవన్ ఆవరణలో మంగళవారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, గ్రామ శాఖ కార్యదర్శులు సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : సీపీఐ ఆవిర్భవించిన నాటి నుంచి పేద ప్రజలు, కార్మిక, కర్షక, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ఉద్యమిస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ఆవరణలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతకాన్ని సీనియర్ నాయకుడు మామిడి చినరాములు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సీహెచ్.సీతారామ్, పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సారెడ్డి రాఘవరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు శివ, సీపీఐ మండల నాయకులు పున్నయ్య, వెంకన్న, శ్రీను, వెంకటేష్, రవి, సతీష్, విజయ్, ఎల్లయ్య పాల్గొన్నారు.



మఠంపల్లిలో..



గరిడేపల్లిలో..



చిలుకూరులో..

శ్రీకాంత్ సేవలు మరువలేనివి



చిలుకూరు పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

చిలుకూరు : చిలుకూరు గ్రామానికి చెందిన ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు అనంతుల శ్రీకాంత్ వర్ధంతిని మంగళవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ విద్యార్థి సంఘం నాయకుడిగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి శ్రీకాంత్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చేపూరి కొండలు, సీపీఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు సామెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అనంతుల రాము, కదారు మధు, నాయకులు శ్రీను, సత్యం, వెంకటి, శ్రీను, జానీ, పాల్గొన్నారు.

గెలిచినా, ఓడినా ప్రజల పక్షమే



నడిగూడెంలో మాట్లాడుతున్న బుర్రి శ్రీరాములు

నడిగూడెం : గెలిచినా, ఓడినా కమ్యూనిస్టులు ప్రజల పక్షమేనని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీకి సీట్లు ముఖ్యం కాదని, ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు డబ్బు వెదజల్లి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి గెలిచారని ఆరోపించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఎం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, బృందావనపురం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఏనుగుల వీరాంజనేయులు, రేఖ తిరపయ్య, ఎస్‌కె.మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

మఠంపల్లి : మండలంలోని నాగార్జున సిమెంట్ పరిశ్రమలో గల ఆర్‌ఆర్‌ఎం(రాంచందర్‌రాజు మెమోరియల్) ఆసుపత్రిలో ఈనెల 27న నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పరిశ్రమ ప్రెసిడెంట్ చక్రధర్ కోరారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సేవా దృక్పథంలో యువకులు, ఉద్యోగులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు ఆయన వెంట డాక్టర్ జె.శ్రీహరిరావు తదితరులు ఉన్నారు.

దుస్తులు పంపిణీ

గరిడేపల్లి : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండలంలోని కల్మలచెరువు గ్రామంలో గల క్రీస్తు సంఘం చర్చిలో పేదలకు పగడాల శ్రీనివాస్ తల్లిదండ్రులు పాపయ్య– సరోజనమ్మ జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ దంపతులు కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక పాస్టర్ అమరవరపు ముత్తయ్య, అమరవరపు అబ్రహం, సైదులు, లాజర్, నరేష్, రమేష్, ప్రవీణ్, ప్రేమ్‌కుమార్, ఆంజనేయులు, వెంకటయ్య, వినోద్, నాగరాజు, మహేష్, కాటయ్య, తిరుపతమ్మ, మరియమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.